# వెటకారం

మారసాని విజయ్‌బాబు
టి.వి.కవిత

**ఆ పోలీసోడు అన్న మాటలకు నా వళ్లు మండుతోంది. ముఖ్యంగా వాడి మాటల్లోని వెటకారానికి. ఆ వెటకారమే లేకపోతే ఆవే మాటలు చాలా గొప్పగా వుండేవి. పోలీసోళ్ల అందరిలాగే వాడికి కూడా లోకజ్ఞానం దండిగా వున్నట్టుంది. మనుషుల తీరు యేమిటో బాగా తెలిసినట్టుంది. అందుకే ఆ వెటకారం. దానిని నేను భరించలేకపోయాను. వాడిని యీడ్చి తన్నాలన్నంత కోపం వచ్చింది.**

అయితే ఆ పని చేయలేకపోయాను. పైగా సహజత్వానికి భిన్నంగా న్యాయమైన నా కోపాన్ని బలవంతంగా దిగమింగుకోవాల్సి వచ్చింది. సహజత్వం కోల్పోయిన మనిషికి ఆనందం దక్కదంటారు. నిజమే కాబోలు. నాలో తెలియని బాధ పెల్లుబుకుతోంది. అదే అతడు సామాన్యుడు అయివుంటే నా తీరు బహుశా మరోలా వుండేది కదా. అందుకే నాపై నాకే అసహ్యమేస్తోంది. నిద్ర పట్టడంలేదు. పక్కపై అటూ యిటూ అసహనంగా పొర్లుతున్నాను.

అసలు నీహారికను సాయంత్రం కలవకుంటే యిదంతా జరిగివుండేది కాదు.

** ** **

పొద్దున ఆఫీసుకు వెళ్లిన వెంటనే అర్జంట్ ఫైల్లోకి నా తలను దూర్చేశాను. మధ్యాహ్నమైనా దాన్నుంచి తలను వెలుపలికి లాగలేకపోయాను.

యింతలో ఆఫీసు బాయ్ వచ్చి మీకు ఫోన్ వచ్చింది సార్ అని చెప్పి వెళ్లిపోయాడు.

అప్పటివరకు చూస్తున్న ఫైలును పక్కన పడేసి వెళ్లి రిసీవరు అందుకున్నాను.

వెన్నెల జలపాతంలా చల్లని మాటలు...

పని వత్తిడితో సతమతమవుతున్న నాకు ఆ మాటలు యెంతో హాయిని కలిగించాయి. నీహారిక మాట్లాడుతునే వుంది... బుజ్జీ యెలా వున్నావురా. నా బంగారూ నీతో మాట్లాడాలని, నిన్ను చూడాలని వుందిరా. సాయంత్రం నాలుగు గంటలకు లుంబినీ పార్క్ దగ్గర నీకోసం యెదురుచూస్తుంటాను. మరచిపోవద్దు. వచ్చేయ్ అంది.

నేను రావడం లేటవుతుంది నీహార్. పని పూర్తవడానికి చాలాసేపు పట్టచ్చు అని అన్నాను.

సరే అయిదింటికైనా రా మహానుభావా.

సరే. సాధ్యమైనంత త్వరగా వచ్చేస్తా. వుండనా...

** ** **

సుజ్కీపై యెన్టీఆర్ మార్గ్ నుంచి నెక్లెస్ రోడ్డు వైపుకు దారితీశాను. జీన్స్‌లో వున్న నీహారిక బండిపై అటో కాలు, యిటో కాలు వేసుకొని కూర్చుంది. తన చేతుల్తో నా నడుమును చుట్టేసింది. చల్లని గాలి రివ్వున వెనక్కి వీస్తుంటే సుజ్కీ వేగంగా ముందు కెళుతోంది. వున్నట్టుండి నా వీపుపై ముద్దుపెట్టింది నీహారిక.

దాంతో నా మనసు పులకరించింది.

నీహార్ అటు చూడూ అన్నాను నేను నెక్లెస్ రోడ్డు సర్కిల్ తిరుగుతూ.

అరే చాలా బాగున్నాయ్‌రా. కాస్త నిలుపుకోరా చూద్దాం అంది నీహారిక. ఫుట్‌పాత్‌పై వెదురుతో అల్లిన రకరకాల వస్తువులను అమ్ముతున్నారు వో యువజంట. ఆ వస్తువుల మాదిరిగానే వాళ్లూ చూడచక్కగా వున్నారు. చామనఛాయతో వెదురు మాదిరిగానే రివటదేలి వున్నారు. ఆ జంట వంటిపై పిసరు కండకూడా యెక్కువగా లేదు.

సుజ్కీని రోడ్డువారగా పార్క్‌చేసి వాళ్లవైపు నడిచాం.

నీహార్ యెంతటి వ్యాయామం చేసినా వాళ్ల మాదిరిగా తీరైన వళ్లు మనకు రాదుకదా అన్నాను.

నవ్వింది నీహారిక. ఆ నవ్వు మనోహరంగా వుంది.

వాళ్ల దగ్గరికి వెళ్లిన తర్వాత...

కూజా ఆకారంలో వున్న వో ఫ్లవర్‌వాజ్‌ను చేతిలోకి తీసుకొంది నీహారిక.


బుజ్జీ యెలా వుంది యిది అని అడిగింది.

అద్భుతంగా వుంది. దీన్ని అల్లడానికి వాళ్లు చాలా శ్రమపడివుండవచ్చు. చూడూ యెంత సన్నగా, నైపుణ్యంగా వెదురును చీల్చి, నునుపు చేశారో అని అన్నాను.

దీనిని యెంతకిస్తారమ్మా అని అడిగింది నీహారిక వాటిని అమ్ముతున్న ఆమె వైపు తిరిగి.

నూటయాభై చెప్పింది ఆమె.

మరో పక్క యిద్దరు



యువతులు ఆమె మొగుడితో బేరం ఆడుతున్నారు.

యేరా తీసుకుందామా అని నన్నడిగింది నీహారిక.

యిప్పుడు డబ్బుకు కొంచెం యిబ్బందిగా వుంది నీహార్. యింకోసారి యెప్పుడైనా తీసుకుందాంలే అన్నాను.

సరేలే అంది నీహారిక. ఆ బొమ్మ చూడు భలేవుంది కదా అంది మరో దానిని చూపిస్తూ...

అవును అన్నట్టు తలూపాను నేను.

వాటిని చూస్తూ సుజ్కీ వైపునకు దారితీశాం.

వున్నట్టుండి యెందుకో మేమిద్దరం వొకేసారి వెనుతిరిగాం.

అదే క్షణంలో వో పోలీసు జీపు వేగంగా వచ్చి అక్కడ ఆగింది. అందులోంచి వో యెస్సై, వొక కానిస్టేబుల్ దిగారు.

తియ్యండి. తీసేయండి అని అరుస్తూ ఆ కానిస్టేబుల్ వో ఫ్లవర్‌వాజ్‌ను యెగసితన్నాడు. అది రోడ్డు పక్కనున్న చెట్టుకు కొట్టుకొని కింద పడి వంకరపోయింది.

చూడ్రా వాడు చేసే పని. అంత అందమైన వస్తువును తన్నడానికి వాడికి మనసెలా వొప్పిందో అంది గాయపడిన తీరుగా విలవిలలాడుతూ నీహారిక.

నేనేం మాట్లాడలేకపోయాను. ఆ పోలీసు చేసిన పని నన్ను కూడా బాధిస్తోంది.

రారా వాడిని అడుగుదాం. యెందుకు తన్నాడో అని పిలిచింది నీహారిక.

పోలీసోళ్లు చేసే పనులకు అర్థం కూడా వుంటుందా. మనం అడిగినా ప్రయోజనం వుండదు నీహార్. యీ ప్రపంచాన్నంతటినీ తామే చక్కదిద్దుతున్నామనే భావనతో వాళ్లుంటారు. మనం ప్రశ్నిస్తే సహించలేరు.

అదంతా నాకు తెలియదు. రా అడుగుదాం అంది నీహారిక మళ్లీ.

యిక యెంత చెప్పినా నీహార్ వినదనే సంగతి నాకు బాగా తెలుసు.

సరే పద అన్నాను. అయితే నా లోలోపలి నుంచి తెలియని టెన్షన్ తన్నుకొస్తోంది. పోలీసోళ్లతో పెట్టుకోవడం మాటలు కాదు కదా. కానీ ఆ మాటలు పైకి అనలేకపోయాను. అంటే నన్నో పిరికివాడి కింద నీహారిక జమ కడుతుందనే భయం కలిగింది. సరే యేదైతే అదే అవనీ అనుకుంటూ నా అంతరంగాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతూ ముందుకు నడిచాను.

నీహారిక యింగ్లీష్‌లో ఆ యెస్సైని, కానిస్టేబుల్‌ని పటపటలాడిస్తోంది. వాళ్లు యెంతో కష్టపడి వీటిని అల్లివుంటారు. యెందుకు అంత కేర్‌లెస్‌గా తంతారు అంటూ కోపంగా దబాయిస్తోంది. అంతగా తన్నాలనే కోరిక మీకుంటే యిలాంటి వొక చక్కటి బొమ్మను తయారుచేసి తన్నండి. అప్పుడు తెలుస్తుంది దాని విలువ అంటూ నిలదీస్తోంది.

నీహారిక వాగ్ధాటికి కొంత తగ్గారు వాళ్లు. దీన్ని నేను వూహించలేకపోయాను. వో మామూలు మనిషి దబాయింపుకు పోలీసోళ్లు తగ్గడం కూడానా. యిది కలా, నిజమా. బహుశా నీహారిక వాగ్ధాటిని, వస్త్రధారణను చూసి ఆమె సామాన్యురాలు అయ్యుండదని, దబాయింపు సెక్షన్‌కు సంబంధించిన యువతి అయి వుండవచ్చునని వాళ్లు భావించారేమో. లేకపోతే వో మామూలు స్త్రీకి పోలీసోళ్లను ప్రశ్నించే ధైర్యం యెక్కడుంటుందని వాళ్లు అనుకొని వుండవచ్చు. అయినా దానిని కన్పించకుండా యిక్కడ అమ్మకూడదు అని అన్నాడు యెస్సై.

యీ లోగా నాక్కూడా కాస్త ధైర్యం వచ్చింది.

వాటిని కానిస్టేబుల్ తన్నడం బాగాలేదు అన్నాను యెస్సైతో.

మా ప్రాబ్లెమ్స్ మాకున్నాయండీ అన్నాడు యెస్సై.

వుండచ్చు. వాటిని అక్కడ్నుంచి తీసేయమని మర్యాదగా చెప్పచ్చుగా అని నేనంటుండగా...

యేంటండీ మీ ప్రాబ్లెమ్స్. వో సామాన్యుడు బతకడాన్ని అడ్డుకోవడమేనా అంది నీహారిక.

ఆ మాటలకు కోపం వచ్చింది యెస్సైకి.

వుండమ్మా, నేనిక్కడ మాట్లాడుతున్నానుగా అన్నాడు అతడు.

అయినా వాళ్లిక్కడ అమ్ముకోవడం ద్వారా యెవరికీ యిబ్బందిలేదు కదండీ. యెందుకు తీసేయ్యాలని అంటున్నారు అన్నాను నేను.

బ్యూటిఫికేషన్ పోతుంది అన్నాడు యెస్సై.

యింత కంటే బ్యూటిఫికేషనా అని ఆ అందమైన వస్తువులను చూపిస్తూ అంది నీహారిక వళ్లు మండుతున్నట్టు.

కాస్త ఆగవమ్మా. మీరు మంచి సజెషన్ యిచ్చారు. తన్నద్దని అతనికి నేను చెబుతాలే. యిక మీరెళ్లండి

అని చెప్పి, ఆ బుట్టలోళ్ల వైపు తిరిగి వాటిని తీసి దారికి అడ్డంలేకుండా పక్కన పెట్టుకొని అమ్ముకోండి అన్నాడు యెస్సై.

వాళ్లు ఆ వస్తువులను ఫుట్‌పాత్ వారగా సర్దుకుంటున్నారు.

అయితే ఆ యెస్సై అంత సాధువుగా మారిపోవడంతో కానిస్టేబుల్‌కు చిర్రెత్తుకొచ్చినట్టుంది. మొత్తం పోలీసు జాతికే అవమానం కలిగినట్టు వుడికిపోయాడు. అయినా యెస్సైని యేమీ అనలేక... మీరిలా రోడ్లో అందరికీ చెప్పుకుంటూ వెళ్లండి దేశం బాగుపడుతుంది అని అన్నాడు వెటకారంగా మావైపు చూస్తూ.

అనవసరంగా మాట్లాడకండి అని అతడితో కోపంగా అన్నాను నేను. తర్వాత యెస్సైతో మాట్లాడుతూ చూడండి అతని ధోరణి అన్నాను.

నువ్వుండవయ్యా నేను మాట్లాడుతున్నాను కదా అని కానిస్టేబుల్‌ను అరిచాడు యెస్సై. తర్వాత మా వైపు చూస్తూ మీరెళ్లండి సార్, అతని మాటలు పట్టించుకోకండి అని మాకు చెప్పాడు.

మేం అక్కడి నుంచి బయలుదేరాం.

** ** **

నెక్లెస్ రోడ్డు పక్కగా తివాచీలా పరచివున్న గడ్డిపై కూర్చున్నాం మేం. యధాలాపంగా హుసేన్ సాగర్‌వైపు చూస్తున్నాను నేను.

మొత్తానికి యీ రోజు నాకు చాలా సంతోషంగా వుంది అంది నీహారిక.

నీ తీరు నాకు చాలానచ్చింది నీహార్. ఐ లవ్ యూ అన్నాను నేను చాలా యిష్టంగా షేక్ హాండ్ యిస్తూ.

బుజ్జీ యింతకీ ఆ పోలీసోడు అంతలా రెచ్చిపోయి యెందుకు తన్నాడంటావ్ అడిగింది నీహారిక.

తెలియదన్నాను.

బహుశా వాళ్లు పేదోళ్లు కాబట్టి. అదే కళాజ్యోతిలో వున్న యేవస్తువునైనా యింతలా తన్నగలడా.

అది వాళ్ల సొంత స్థలం కదా. అలా యెందుకు చేస్తాడు.

నవ్వుతూ అంది నీహారిక. బుజ్జీ యేదైనా వొక వస్తువును మనం వుత్పత్తి చేస్తేనే దానికి మనం యజమాని అవుతాం. ఆ కళాజ్యోతి వున్న ప్రాంతం... అంటే ఆ భూమిని, దాని యజమానిగా చెప్పుకుంటున్న అతను తయారు చేశాడంటావా. పోనీ అతని పూర్వీకులు తయారు చేశారా అని నా ముఖం వైపు పరిశీలనగా చూసింది.

అదెలా కుదురుతుంది.

చూశావా గమ్మత్తు. భూమి సహజ వనరు. అది ప్రకృతి లోనిది. యీ భూమ్మీద వున్న వ్యక్తులందరికీ దానిపై హక్కు వుంది. అయితే జరుగుతోంది అది

## దాశరథి కొత్త రచన 'అమృతం గమయ' కొత్త సీరియల్ త్వరలో...



తెలంగాణ జీవితాన్ని, ఉద్యమ చరిత్రని, ఆధ్యాత్మిక చింతనా శైలిని రంగరించి జీవధారవంటి కథనంతో 'జీవనయానం', 'వేదం- జీవన నాదం' రచనలు అందించిన అక్షర వాచస్పతి దాశరథి రంగాచార్య కలం నుంచి వెలువడిన మరో ధారావాహిక 'అమృతం గమయ' త్వరలో 'వార్త ఆదివారం' సంచికలో ప్రారంభమవుతుంది. అఖిల పాఠకలోకానికి ఇదొక అపురూప కానుక.

కాదు. యే జానడు ప్రాంతాన్ని తీసుకున్నా దానిపై యెవరో వొక వ్యక్తి మాత్రమే హక్కు కలిగివుంటాడు. మన పాలకులు అఖండులు. వాళ్లు తలచుకుంటే యేమైనా చేయగలరు. చూస్తుండు. త్వరలో మనం పెను ప్రమాదంలో చిక్కుకుంటాం అంది నీహారిక.

నేను నీహారిక వైపు యేమిటన్నట్టు ఆశ్చర్యపోయి చూశాను.

పారే సెలయేరులోంచి కూడా ఇక మనం గుక్కెడు నీళ్లను స్వేచ్ఛగా తాగేందుకు హక్కుండదు.

యీ భూమి మాదిరిగానే సహజమైన నీటి వనరులపైన కూడా కొందరికి మాత్రమే భవిష్యత్‌లో హక్కులు వుంటాయి. అప్పుడు నువ్వు ఆ నీటిని వాడుకోవాలంటే ధర చెల్లించాల్సి వస్తుంది. పైగా అది జనార్ధన నాయుడి చెరువు, యిది వెంకట్రామరెడ్డి జలపాతం, ఆ పక్కనుందేమో కామేశ్వరరావు సెలయేరు అని చెప్పుకోవాల్సి వస్తుంది. మన హక్కులేంటో గుర్తించి, రక్షించుకోకపోతే చివరికి సర్వసం పోగొట్టుకోవాల్సి వస్తుంది. అందుకే అప్రమత్తంగా వుండాలి.

**నవ్వుతూ అంది నీహారిక. బుజ్జీ యేదైనా వొక వస్తువును మనం వుత్పత్తి చేస్తేనే దానికి మనం యజ మాని అవుతాం. ఆ కళాంజలి వున్న ప్రాంతం... అంటే ఆ భూమిని, దాని యజమానిగా చెప్పుకుం టున్న అతను తయారు చేశాడంటావా.**

నాకు నీహార్ మాటలు అర్ధం అయి కానట్టు వున్నాయి.

వున్నట్టుంది కంగారుపడింది నీహారిక.

యేమిటన్నట్టుగా చూశాను నేను.

అరే మనం వచ్చేసిన తర్వాత, మనపై కోపాన్ని కూడా పోలీసోళ్లు వాళ్లపై చూపారేమో అంది.

యేమో చెప్పలేం అన్నాను నేను.

వో పనిచేద్దామా అంది.

యేమిటన్నట్టు చూశాను.

మళ్లీ అక్కడకు వెళ్లివద్దామా. సరే అన్నాను నేను.

సారీరా. నా మనసెందుకో వూరట చెందటంలేదు. నీకు యిబ్బంది అని అన్పించకపోతే వెళ్లొద్దాం అంది రిక్వెస్టుగా.

నేను లేచి నిలబడి, నీహారిక లేచేందుకు సాయంగా చేతిని ముందుకు చాపాను.

** ** **

మేం వెళ్లిన తర్వాత పోలీసులు మిమ్మల్నేమైనా అన్నారా అని వాళ్లను అడిగింది నీహారిక.

లేదమ్మా అని మావైపు వాళ్లు కృతజ్ఞతగా చూశారు.

భయపడకుండా నిజం చెప్పండి అంది నీహారిక కాస్త రెట్టిస్తూ.

లేదమ్మా అన్నారు మళ్లీ వాళ్లు.

సరే అని అక్కడి నుంచి వెళుతుండగా...

యిందాక దీనిని కావాలని అడిగారు కదమ్మా అంటూ ఫ్లవర్‌వాజ్‌ను ఆమె నీహారికకు అందించపోయింది.

యిప్పుడు వద్దులేమ్మా. యింకోసారి యెప్పుడైనా తీసుకుంటాం అంది నీహారిక.

మీ కిష్టం వచ్చినంత యివ్వమ్మా అంది ఆమె అభిమానంతో. అయినా వాళ్లు చెప్పిన దానికంటే తక్కువ యివ్వడానికి నీహారికకు మనసొప్పలేదు. అందుకే వద్దులెండి అంది.

యీలోగా నలుగురు కుర్రోళ్లు ఆమె భర్తతో మేం అడిగిన దానికంటే పెద్దగా వున్న వాజ్‌ను బేరం చేశారు. డెబ్బై అయిదు రూపాయలు యిస్తామన్నారు చివరికి.

సరేనని బేరం తెంచాడు అతడు.

మళ్లీ ఆ కుర్రోళ్లు యేమనుకున్నారో యేమో. మాకొద్దులే అని అన్నారు.

యీ మాత్రం దానికి బేరం యెందుకు ఆడుతారో అని నిష్ఠూరపోయింది ఆమె వాళ్లవైపు చూస్తూ. అయినా ఆ మాటల్ని వాళ్లు యే మాత్రం ఖాతరు చేయకుండా వెళ్లిపోయారు.

యివ్వండి మేం తీసుకుంటాం అని అన్నాను నేను. డెబ్బై అయిదు రూపాయలు ఆమె చేతిలో వుంచుతూ.

నీహారిక సంతోషంగా ఆ వాజ్‌ను చేతిలోకి తీసుకొంది.

చూడ్రా చేతులతో పట్టుకోవాల్సిన సొగసైన వస్తువును తన్నాడు. వాడూ మనిషేనంటావా అని అంది.

నేనేం చెప్పలేకపోయాను.

తిరిగి నెక్లెస్ రోడ్డు దగ్గరకు వెళ్లి కూర్చున్నాం.

